క్లుప్తంగా

సన్మానం



రాయపర్తి : అర్జున అవార్డును పొందిన సందర్భంగా మండలానికి చెందిన జీవాంజి దీప్తిని డిసేబుల్డ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (డీఎస్ఓఐ) జాతీయ అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్ పాషా మంగళవారం శాలువాతో సన్మానించారు. అనంతరం యాకూబ్ పాషా మాట్లాడారు. దీప్తి అర్జున అవార్డు అందుకోవడం అభినందనీయమని చెప్పారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రమాదాల నివారణ సామాజిక బాధ్యత



చెన్నారావుపేట : ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్థానిక ఏఎస్సై లక్ష్మణమూర్తి అభివర్ణించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండలంలోని జల్లిలో గ్రామస్తులతో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడారు. రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని చెప్పారు. సమాజంలోని ప్రతిఒక్కరూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, కానిస్టేబుళ్లు క్రాంతికుమార్, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న కల్యాణం



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 2న కల్యాణం ఉంటుందని ఆలయ నిర్మాణకర్త మాద్రాజు వెంకన్న తెలిపారు. ఆ గ్రామంలో కార్యక్రమ వాల్‌పోస్టర్లను గ్రామస్తులతో కలిసి ఆయన మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. 2వ తేదీ నవగ్రహాలు, సుబ్రమణ్యేశ్వర స్వామి స్వామి విగ్రహాల ప్రతిష్ఠ, శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం ఉంటాయని తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు సమ్మయ్య, మేడి సమ్మయ్య, వల్లె శ్రీను, కత్తాల వెంకన్న, అటికె కుమారస్వామి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నర్సింహులు

ఖానాపురం : డీటీఎఫ్ మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, మోతీలాల్, సుమలత, ప్రధాన కార్యదర్శిగా జగన్, కార్యదర్శులుగా సంతోశ్, వాగ్యా, సురేందర్, జిల్లా కౌన్సిలర్లుగా యాకయ్య, రజితదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వెంకటయ్య, కోకన్వీనర్‌గా శ్రీనివాస్, సభ్యులుగా సూరయ్య, లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీని ఉపాధ్యాయులు అభినందించారు.

లక్కమారి కాపు సంఘం కమిటీ..

సంగెం : మండలంలోని మొండ్రాయిలో లక్కమారి కాపు సంఘం మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీని సంఘం గౌరవ అధ్యక్షుడు కడ్దూరి సంపత్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా కడ్దూరి సంపత్, అధ్యక్షుడిగా కొట్టం రాజు, ఉపాధ్యక్షుడిగా అనుముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోనె కుమారస్వామి, కోశాధికారిగా పెంతల సంపత్, సహాయ కార్యదర్శిగా కూస కరుణాకర్, ముఖ్య సలహాదారుగా పొన్నాల నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి చంద్రశేఖర్, శంకర్, కూస రాజు, అనుముల భిక్షపతి, పెంతల రాజు, ఊరటి కొమురెల్లి, పెంతల అనిల్, అనుముల రవి, చంద్రమౌళి, గోనె ప్రతాప్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు ఏడాకుల మల్లారెడ్డి, పెండ్లి పురుషోత్తం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సహకార సంఘం కమిటీ..

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటలో గౌడ సహకార సంఘం కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగెల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడుగా నల్లగొండ రమేశ్, కార్యదర్శిగా తడుక మొగిలి, డైరెక్టర్లుగా మోడెం ఎల్లమ్మ, సంకటి మల్లక్క ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎన్నికల అధికారి విజయ భాస్కర్‌రెడ్డి ధృవీకరణ పత్రం అందజేశారు.

నివాళి

చెన్నారావుపేట : మండలంలోని బాపునగర్ తండాకు చెందిన లకావత్ లాలు అనారోగ్యంతో మృతి చెందగా అతడి మృతదేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాదావత్ రాజేందర్, మాజీ సర్పంచ్ భూక్య భద్రునాయక్, నాయకులు బాదావత్ మేఘ్యానాయక్, వెంకన్న, లింగం, వీరన్న, భద్రు, హనుమా, రాంచందర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

- కంకర పోసి వదిలేసిన వైనం

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాలకు ఎంఆర్ఆర్ నిధులతో కాంట్రాక్టర్ చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణం రెండేళ్లుగా కొనసాగుతోంది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేసిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో రైతులు, ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలినడకా కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. దుక్కిటెద్దులు కంకర రాళ్లపై నడవలేక పారిపోతున్నాయి. సుమారు రెండున్నరేళ్ల క్రితం వెంకటాపురం–మహ్మదాపురం–రాజేశ్వర్‌రావుపల్లి గ్రామాలకు రూ.40 కోట్లు, రేకంపల్లి–తిమ్మంపేట రోడ్డుకు రూ.1.75 కోట్లు, గోపాలపురం–గొల్లపల్లి రోడ్డుకు రూ.1.28 కోట్లు, చలపర్తి మార్కెటింగ్ గోదాము నుంచి లక్నేపల్లి–మల్లంపల్లి రోడ్డుకు రూ.40 లక్షలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. టెండరు ప్రక్రియ ముగిసి సుమారు రెండేళ్ల క్రితమే కాంట్రాక్టర్ రోడ్ల నిర్మాణం చేపట్టగా తదనంతరం ప్రభుత్వం మారింది. ఈ క్రమంలో తారు రోడ్ల నిర్మాణాలు కంకర పోసిన దశలో నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజలు, వ్యాపారస్తులు రాకపోకలకు సతమతం అవుతున్నారు. వ్యవసాయ బావుల వద్దకు కూలీలను తీసుకెళ్లాలంటే ట్రాక్టర్‌ను కిరాయికి మాట్లాడుకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని రోడ్ల నిర్మాణాలు కొనసాగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కంకర పోసి వదిలేసిన మండలంలోని గోపాలపురం–గొల్లపల్లి లింక్ రోడ్డు

త్వరలో మొదలు కానున్న పనులు..!

మండలంలోని నాలుగు లింక్ రోడ్ల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిసింది. ప్రభుత్వం మారిన క్రమంలో గతంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం చేపట్టిన క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం సహకరించకపోవడం వల్లే రోడ్ల నిర్మాణాలు నిలిచిపోయాయన్న వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయి. కాగా ఇటీవలే సదరు రోడ్ల నిర్మాణానికి సెటిల్‌మెంట్ అయ్యిందని, త్వరలో రోడ్ల నిర్మాణాలు మొదలవుతాయని తెలుస్తోంది. కాగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే రోడ్ల నిర్మాణం కొనసాగిస్తామని కాంట్రాక్టర్ మొండికేస్తున్నట్లు సమాచారం.

త్వరలో పనులు చేపడతాం

నాలుగు లింక్ రోడ్ల నిర్మాణ పనులు త్వరలో చేపడతాం. గతంలోనే కంకర పనులు, కల్వర్టుల నిర్మాణం పూర్తి అయ్యాయి. ఇక రోడ్లపై బీటీ వేయాల్సి ఉంది. ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లు జాప్యం చేశారు. బిల్లులు రాకపోవడంతో పనులు ఎలా చేయాలని కాంట్రాక్టర్ మొండికేస్తున్నారు. పనులు చేయించడంలో ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయిస్తాం.

– రజనీకాంత్, స్పెషల్ ఏఈ, పంచాయతీ రాజ్

బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నర్సంపేట : భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ ప్రజాయుద్ధనౌకగా గుర్తింపు పొందిన గద్దర్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్ అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి సంజయ్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడారు. బండి సంజయ్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బండి సంజయ్‌ని రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. సంజయ్‌ని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాదిల్ల నరేశ్, పట్టణ అధ్యక్షుడు షఫీ, మండల అధ్యక్షుడు బొంత రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

‘ఖేలో భారత్’ క్రీడోత్సవాలు ప్రారంభం

వర్ధన్నపేట : పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఖేలో భారత్ క్రీడోత్సవాలను ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆరెపల్లి సుజిత్ మంగళవారం ప్రారంభించారు. ఆయన లుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుజిత్ మాట్లాడారు. విద్యార్థులు సుభాశ్ చంద్రబోస్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేలా, ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నిషా విముక్త్ భారత్‌ను తయారు చేయడమే లక్ష్యంగా సంఘం ముందుకు సాగుతోందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గద్దె రమేశ్, డాక్టర్ శ్రీనివాసరావు, బెల్లం కార్తీక్, అభిలాశ్, అజయ్, జశ్వంత్, శివమణి, రాణయ్, శశాంక్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్యంతో సమస్యల పరిష్కారం

సంగెం : ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా మహిళల, బాలికల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎంపీపీ కళావతి తెలిపారు. మండల కేంద్రంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు లింగ ఆధారిత హింస, నివారణ, పరిష్కారాలపై మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు సామాజిక బాధ్యతతో పని చేయాలని ఆకాంక్షించారు. ప్రజలను చైతన్యవంతం చేసి మహిళల సమస్యలను గుర్తించి పరిష్కారం చూపించే దిశగా కృషి చేయాలని సూచించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస సమాజం ప్రతిఘటించాలని కోరారు. మహిళలకు సహకారం అందించి రక్షణ కల్పించే వ్యవస్థల సమన్వయంతో ఆపదలో ఉన్న వారికి మహిళా సహాయత కమిటీలు అండగా నిలవాలని చెప్పారు. సదస్సులో కమ్యూనిటీ లీడర్ రాధిక, క్లస్టర్ కోఆర్డినేటర్ వనిత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళావతి

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు షురూ



సాక్షి ఎఫెక్ట్..

సంగెం : మండలంలోని చింతలపల్లి రైల్వేస్టేషన్‌లో ఎట్టకేలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలయ్యాయి. మండలంలోని చింతలపల్లి, ఎల్గూర్ స్టేషన్లలో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినా పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడుతున్న ఇబ్బందులపై ‘ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంలో నిర్లక్ష్యం’ శీర్షికతో ఈనెల 4న ‘సాక్షి’లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రైల్వే అధికారులు చింతలపల్లి స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఇక్కడ నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఎల్గూర్ స్టేషన్‌లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



నెక్కొండ : ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

రాయపర్తి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా నిధులు విడుదల చేయడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాలకు సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసిందంటూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, నాయకులు పెండ్లి మహేందర్‌రెడ్డి, మందపురి మహేందర్, సమ్మయ్య, గుగులోతు శ్రీనివాస్, మచ్చ రమేశ్, నీలయ్య, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని బొల్లికొండ గ్రామ రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్‌నాయక్ మాట్లాడారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బానోతు చంద్రు, నాయకులు బానోతు వెంకన్న, డప్పు వెంకన్న, కాసోజు భీష్మాచారి, బానోతు నెహ్రూ, మాలోతు దివ్య, ఈరమ్మ, సంతోశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని రేకంపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మాధవరెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు మాట్లాడారు. రేకంపల్లిని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం జనార్దన్, నాయకులు కానుగుల కోటి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పెంపులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం : వృద్ధాప్య, వితంతు పింఛన్ పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెన్షనర్లతో కలిసి ప్రకాశ్‌రావు మంగళవారం నిరసన తెలిపి మాట్లాడారు. అధికారంలోకి రాగానే వృద్ధాప్య, వితంతు పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని, దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున ఇస్తామన్న హామీని ప్రభుత్వం 14 నెలలు గడచినా అమలు చేయడం లేదని చెప్పారు. పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి తదనంతరం విస్మరించడం సరికాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎన్నికల హామీ మేరకు పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాగం సతీశ్, గంగాపురం రాజు, వడ్డె రాజశేఖర్, బరిగెల వీరన్న, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ప్రకాశ్‌రావు, తదితరులు

ఆలయ ఆర్చ్ నిర్మాణానికి హామీ



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి సింహద్వార (ఆర్చ్) నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ బాధ్యులు నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మంగళవారం కలిసి ఆలయ సింహద్వారా నిర్మాణంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించారు. సింహద్వారా నిర్మాణానికి ఫిబ్రవరి 2న సొంత నిధులతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చెడిపాక ఉపేందర్, గిరగాని నర్సయ్య, లాల్‌సాహెబ్, రామస్వామి, పులి వెంకన్న, సునీల్, వినోద్‌కుమార్, రమేశ్, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి విగ్రహ ఏర్పాటుకు..

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తెలిపారు. ఎల్లయ్య ఆధ్వర్యంలోని బృందం హైదరాబాద్‌లో శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిసి విగ్రహ ఏర్పాటుకు సహకారం కోరింది. ఈ సందర్భంగా మీడియాతో ఎల్లయ్య వివరాలు వెల్లడించారు. వివేకానందుడి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్, స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ముద్రబోయిన శ్రీనివాస్, క్యాషియర్ అందె వెంకట మల్లయ్య, కార్యదర్శి బెల్లి నాగరాజు, కోశాధికారి చెన్నబోయిన సురేశ్, సభ్యులు చెన్నబోయిన రాజు, శ్రీనివాస్, సాగర్, దిలీప్, మహేశ్, కత్తి రవి, సుధాకర్, శరత్, కొత్తపల్లి రఘు, కుతాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే కూలి పెంపు

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దయాకర్



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్

నల్లబెల్లి : పోరాటాల ఫలితంగానే ఇటుక బట్టీ కార్మికులకు యాజమాన్యాలు కూలి పెంచాయని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దయాకర్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఇటుక బట్టీ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గత నెల 18న యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వగా ఈనెల 19 నుంచి సమ్మె చేసినట్టు తెలిపారు. దీంతో యాజమాన్యాలు దిగి వచ్చి కూలి పెంచాయని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులైనప్పటికీ కూలి పెంపును సాధించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమశక్తిని యజమాన్యాలు గుర్తించేలా 10 రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. ఐక్యపోరాటాలతోనే సమస్యలు పరిష్కారమౌతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నర్సంపేట ఏరియా అధ్యక్షుడు బరిగెల కుమార్, డివిజన్ నాయకులు గొర్రె ప్రదీప్, రాజేందర్, సురేశ్, రాజు, శైలజ, దేవేందర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

‘హెల్త్ యూనివర్సిటీలో అక్రమాలు’

వర్ధన్నపేట : కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆర్ఎస్‌పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వల్లందాసు కుమార్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్య ఆరోపించారు. పట్టణంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీపీటీ, బీఎస్సీ నర్సింగ్, తదితర కోర్సులకు సంబంధించిన పలువురు విద్యార్థులకు అడ్మిషన్ క్యాన్సల్ చేసి మళ్లీ జరగబోయే వెబ్ ఆప్షన్స్‌కు అవకాశం లేకుండా చేస్తున్నారని చెప్పారు. సకాలంలో స్పందించని విద్యార్థులకు సైతం మళ్లీ అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామన్నారు. విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను కూడా ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ, చెల్లించకపోతే అడ్మిషన్ కాన్సల్ చేస్తున్నారని తెలిపారు. సుమారు 300 మందికి మళ్లీ అవకాశం లేకుండా చేశారని వివరించారు. బాధిత విద్యార్థులకు అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ హయాంలోనే సుపరిపాలన

- టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

నర్సంపేట : కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంత్ తెలిపారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మీద, ఎమ్మెల్యే మాధవరెడ్డిపైనా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎంత మంది పేదలకు ఇళ్లు కట్టించావని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని మోసపూరిత హామీలతో గద్దెనెక్కి బీఆర్ఎస్ నాయకులు పేదలను మోసగించారని చెప్పారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. తుపాకి రాముడి తరహా మాటలు మానుకోవాలని హితవు పలికారు. లేకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

అంగన్‌వాడీ టీచర్ మృతి



నిర్మల (ఫైల్)

నల్లబెల్లి : మండలంలోని రేలకుంట అంగన్‌వాడీ టీచర్ రాసపుత్ర నిర్మల (45) అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భానోతు సారంగపాణి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు.

గుండెపోటుతో హోంగార్డు..



శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

దుగ్గొండి : మండలంలోని బంధంపల్లి గ్రామానికి చెందిన స్థానిక హోంగార్డు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (57) మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మూడ్రోజుల క్రితం గుండెపోటుకు గురి కాగా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు నివాళులర్పించి ప్రభుత్వం తరఫున రూ.10 వేల తక్షణ ఆర్థికసాయం అందజేశారు. నాయకులు తోకల శ్రీనివాసరెడ్డి, ఆకుల శ్రీనివాస్, ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్ నివాళులర్పించారు.

దుర్గమ్మ ఆలయంలో పూజలు



నెక్కొండ : మండలంలోని నక్కలగుట్టతండాలోని దుర్గమ్మ ఆలయంలో విగ్రహ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గిరిజనలు సాంప్రదాయ పద్ధతుల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గిరిజనులు దుర్గమ్మ ఆలయాన్ని నిర్మించుకుని దైవభక్తి పెంపొందించుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, రావుల మహిపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం తీసుకోవాలి

ఖానాపురం : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో అర్హులైన రైతులు సభ్యత్వం తీసుకోవాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి కోరారు. సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మండలంలోని పట్టా భూములు కలిగిన రైతులందరూ సొసైటీలో రుణం తీసుకోవడానికి అర్హులేనన్నారు. రైతులు ముందుగా సొసైటీలో రూ.330 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. తదనంతరం సభ్యత్వం ఉన్న రైతులకు అర్హత మేరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ సాయం

నల్లబెల్లి : గీసుకొండ మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పసునూటి స్వాతి కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వారి మిత్రుడు కర్ణకంటి రామ్మూర్తి హెచ్ఎంగా పని చేస్తున్న నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం మంగళవారం రూ.10 వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామ్మూర్తి మాట్లాడారు. స్వాతి కళ్యాణ్ దంపతులు అమెరికాలో ఉన్నప్పటికీ గతంలోనూ వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారని చెప్పారు. కరోనా సమయంలోనూ లక్షలాది రూపాయలు వెచ్చించి శానిటైజర్స్ పంపిణీ చేశారని, వివిధ క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు ఆర్థిక సహకారం అందజేశారని వివరించారు. పాఠశాల విద్యార్థులకు తోడ్పాటు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం తోడ్పాటు

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లికి చెందిన బోనగిరి సందీప్ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన వైద్యం కోసం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రూ.5 వేల సాయం అందజేశారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై వీధి కుక్కల దాడి

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలిలో మంగళవారం నలుగురిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. గ్రామంలో వీధి కుక్కల బెడద ఉందని గ్రామస్తులు వాపోయారు. ద్విచక్ర వాహనదారులను సైతం వెంబడించి ప్రయాణికులను కరుస్తున్నాయని స్థానికులు తెలిపారు. వీధి కుక్కల బెడద నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.